# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేదీ.15-12-2017.

# సుబ్రమణ్యం హత్య కేసులో 9 మంది నిందితుల అరెస్ట్

ది. 6. 12. 2017 ఉదయం సుమారు 11 గంటల సమయంలో విజయవాడ మాచవరం డౌన్ రామబ్రహ్మం వీధిలో కాళిదాసు సుబ్రమణ్యం అలియాస్ వేమూరి సుబ్బు (33) అనే వ్యక్తిని 3 మోటార సైకిళ్ళపై ఆరుగురు వ్యక్తులు వచ్చి విచక్షణా రహితంగా కత్తులతో నరికి చంపి, వారి వచ్చిన మోటారు సైకిళ్ళపై పారిపోయారు.

పై సంఘటన జరిగిన వెంటనే విజయవాడ పోలీస్ శాఖ అప్రమత్తమై 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిందితల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది.

ది. 14. 12. 2017 వరకు పై హత్యకు ముఖ్య సూత్రదారులైన మరియు పాత్రదారులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

1) గుంటూరు జిల్లా, తెనాలి ఐతానగర్‌కు చెందిన గద్దేటి బాలబాస్కర్ అలియాస్ బాలయ్య (30) (రౌడీషీటర్)
2) గుంటూరు జిల్లా, తెనాలి ఐతానగర్‌కు చెందిన నూకలపాటి అరుణ్‌కుమార్ (21)
3) గుంటూరు జిల్లా, తెనాలి ఐతానగర్‌కు చెందిన సముద్రాల పవన్‌కుమార్ (24) (రౌడీషీటర్)
4) గుంటూరు జిల్లా, తెనాలి ఐతానగర్‌కు చెందిన కామేపల్లి లక్ష్మయ్య (27) (రౌడీషీటర్)
5) గుంటూరు జిల్లా, తెనాలి ఐతానగర్‌కు చెందిన అద్దంకి సుధాకర్ (20) (రౌడీషీటర్)
6) గుంటూరు జిల్లా, తెనాలి ఐతానగర్‌కు చెందిన తోమాటి నాగరాజు అలియాస్ కిల్లి నాని (21) (రౌడీషీటర్)
7) గుంటూరు జిల్లా, తెనాలి ఐతానగర్‌కు చెందిన గద్దేటి సురేంద్ర (37) (రౌడీషీటర్)
8) తెనాలి అమర్తలూరు మండలానికి చెందిన దూరు వజ్రాల బాబు (21) (రౌడీషీటర్)
9) గుంటూరు జిల్లా తేలప్రోలుకు చెందిన మహమ్మద్ గాలిబ్ (42)

హత్యకు గురైన కాళిదాసు సుబ్రమణ్యం అలియాస్ వేమూరి సుబ్బు, అతని అన్నయ్య కాళిదాసు సత్యం మరియు కొంత మంది కలసి గ్రూపు తగాదాల నేపథ్యంలో ఒకరిపై ఒకరకు ఆధిపత్యం చలాయించే క్రమంలో ఏప్రిల్ 2014 సం॥లో తెనాలి బస్‌స్టాండ్ వద్ద మేడిశెట్టి కృష్ణ అనే వ్యక్తిని హత్య చేశారు. సదరు హత్యకు ప్రతీకారంగా గద్దేటి సురేంద్ర మరికొంత మంది కలసి నవంబర్ నెల 2015 సం॥లో కాళిదాసు సుబ్రమణ్యం అన్నయ్య కాళిదాసు సత్యంను కత్తులతో నరికి దుగ్గిరాలలో హత్య చేశారు. కాళిదాసు సుబ్రమణ్యం గతకొంత కాలంగా తెనాలి నుండి విజయవాడ వచ్చి తన కుంటుంబ సభ్యులతో కలసి రాజరాజేశ్వరిపేటలో నివాసం ఉంటున్నాడు. కాళిదాసు సుబ్రమణ్యంను చంపాలని ముద్దాయిలు విజయవాడ పలుమార్లు వచ్చి, రెక్కీ నిర్వహించుకుని, 6 కత్తులు కొనుగోలు తెలిసింది.

ఈ కేసులో ముద్దాయిలు తెనాలికి చెందినవారై ఉండటం వలన విజయవాడలో వసతి ఇవ్వడానికి దారిచూపించడానికి మహమ్మద్ గాలిబ్ సహాయం తీసుకున్నారు. ముద్దాయిలు సుబ్రమణ్యంను చంపడానికి పలుమార్లు విజయవాడ వచ్చి గాలిబ్ వద్ద వసతి పొందినారు. అదే విధంగా సుబ్రమణ్యంను చంపడానికి కొనుగోలు చేసిన 6 కత్తులు మూడు బ్యాగుల్లో పెట్టి వాటిని సీతారామ్‌పురం జంక్షన్ వద్ద ఉన్న గాలిబ్ షెడ్డులో ఆశ్రయం పొందారు. నవంబర్ నెల చివరి వారంలో తెనాలి నుండి సురేంద్ర, బాలయ్య, సుధాకర్, లక్ష్మయ్య, పవన్ అలియాస్ లడ్డు విజయవాడ వచ్చి రెక్కి చేసుకుని వెళ్లినారు.

*(మిగతా 2వ పేజీలో ...)*

హత్య జరిగే సమయంలో ఎవరికీ తెలియకుండా ఉండడానికి 6 సెల్‌ఫోన్‌లు కొని, వాటిలో నకిలీ అడ్రస్సులు ఉన్న సిమ్‌లను ఉపయోగించడం జరిగింది. వజ్రాల బాబును, సుబ్బు తరచూ వచ్చే ప్రదేశానికి ముందే వచ్చి, అతని కదలికలను పసిగట్టవలసిందిగా ఆదేశించారు. ఈ సంఘటనకు కొన్ని రోజుల ముందు నిందితులందరూ తిరుమల వెళ్ళి మొక్కుకుని గుండు చేయించుకున్నారు.

కాళిదాసు సుబ్రమణ్యం తరచూ మాచవరం డౌన్‌లో జైదుర్గా టీస్టాల్ ప్రక్కన రామబ్రహ్మం వీధిలోకి వస్తున్నాడని తెలుసుకుని అతన్ని అక్కడే దాడి చేయాలని నిర్ణయించుకున్నారు. దానికి అనుగుణంగా ది.4.12.2017న గద్దేటి సురేంద్ర ఆధ్వర్యంలో బాలయ్య, లక్ష్మయ్య, పవన్ అలియాస్ లడ్డు, సుధాకర్ మరియు నాగరాజులు సుబ్రమణ్యంపై దాడికి పథకరచన చేశారు. ది.6.12.17న తెల్లవారు ఝామున 3 మోటారు సైకిళ్ళపై తెనాలిలో బయలుదేరి సుమారు 6 గంటల సమయంలో విజయవాడ చేరుకున్నారు. గద్దేటి బాలయ్య వజ్రాల బాబును మాచవరం డౌన్‌లో జైదుర్గా టీస్టాల్ వద్ద దింపి, ఒక సెల్‌ఫోన్‌ను వజ్రాల బాబుకు ఇచ్చి సుబ్రమణ్యం అలియాస్ సుబ్బు అక్కడికి రాగానే అతని కదలికలను చెప్పమని నియమించాడు. మిగిలిన వారందరూ గాలీబ్ షెడ్డు వద్ద ఉన్నారు. తోమాటి నాగరాజు ఒక మోటారు వాహనంపై మాచవరం డౌన్‌కు వెళ్ళి చూసిరావడం జరిగింది. వజ్రాల బాబు ఫోన్ ద్వారా అందిన సమాచారంపై గద్దేటి బాలయ్య, నాగరాజులు ఒక మోటారు వాహనంపై, లక్ష్మయ్య, పవన్ అలియాస్ లడ్డు ఒక మోటారు వాహనంపై, అరుణ్, సుధాకర్ మరొక మోటారు వాహనంపై సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ సిమెంట్ బల్లపై కూర్చున్న కాళిదాసు సుబ్రమణ్యంను ముందుగా బాలయ్య బండిదికి కత్తితో నరకగా అతను తప్పించుకునేందుకు ప్రయత్నించగా పవన్, అరుణ్‌లు కూడా బ్యాగ్‌లో ఉన్న కత్తులను బయటకు బైక్‌లపై వెళ్ళి ప్రక్క సందులో నుండి ఏలూరు రోడ్డు, చుట్టుగుంట మీదుగా వారధి వైపుకు వెళ్ళి, గుంటూరు వైపునకు పారిపోయారు.

దర్యాప్తులో భాగంగా హత్యకు ఉపయోగించిన నాలుగు మోటారు సైకిళ్ళు, 6 కత్తులు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ కేసు విచారణలో భాగంగా పైన తెలియజేసిన ముద్దాయిల అందరి కదలికలు సీసీ టివి కెమేరాల మరియు నిందితులు వినియోగించిన సెల్‌ఫోన్‌లు మరియు ఇతర మార్గాల ద్వారా వారిని గుర్తించి, వారే ఈ హత్య చేశారని నిర్ధారించడం జరిగింది. ఈ విధంగా ఈ కేసులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం దర్యాప్తులో ఉపయోగించడం జరిగింది. ఇదికాక నగరంలోని రౌడీలు, కేడీలు మరియు ఇతర క్రైం సస్పెక్ట్‌లపై నిఘా పెంచుతూ, వారి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారిపై గట్టి నిఘా పెట్టడం జరుగుతోంది. అంతేకాక ఇతర జిల్లాల నుండి విజయవాడకు మరియు విజయవాడలోని ఒక పోలీస్‌స్టేషన్ నుండి మరొక పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయిన వివిధ రకాల షీటర్‌లను తక్షణమే పరిశీలించి, వారిపై గట్టి నిఘా పెట్టడం జరుగుతోంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తరువాత ప్రజలు అదే విధంగా ప్రభుత్వం రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించాలని కోరుకుంటూ, అభివృద్ధిలో తమవంతు తోడ్పాటును అందిస్తుండగా మరో ప్రక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా వివిధ రాష్ట్రాలు మరియు దేశాలను నుండి పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తికనబరచి ముందుకు వస్తున్నారు. ఇటువంటి తరుణంలో శాంతియుత వాతావరణానికి భంగం కలిగించే అరాచక శక్తులను ఉక్కుపాదంతో అణచివేసి మన రాష్ట్రాన్ని ప్రగతిపదంలో నడిపించి భారతదేశంలో అత్యున్నత స్థానంలో నిలబెట్టేందుకు మన ప్రభుత్వం కృషి చేస్తుంది.

*(మిగతా 3వ పేజీలో ...)*

నూతన అమరావతి రాజధానిలో భాగమైన విజయవాడ నగరంలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జీవించేందుకు, శాంతి భద్రతలు పరిరక్షించి, విజయవాడను సురక్షిత మరియు నేర రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ కమీషనర్ గారి సారధ్యంలో పోలీస్ శాఖ పలు సంస్కరణలు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. వివిధ రకాల నేరగాళ్లపై కఠిన వైఖరిని అవలంభిస్తూ వారిపై ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో నగరంలో రౌడీయిజం, గూండాయిజం, ప్రైవేటు పంచాయితీలు, అనే పదాలకు ఆస్కారం లేకుండా నగరంలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో ఉన్న రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు మరియు వివిధ రకాల నేరగాళ్ళకు కౌన్సిలింగ్ నిర్వహించి పాత నేర ప్రవృత్తిని విడనాడాలని, శాంతి భద్రతలకు, సామాన్య ప్రజాజీవనానికి ఇబ్బందులు కలుగజేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు హెచ్చరించడం కూడా జరుగుతోంది. పలు పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో కార్డన్‌సెర్చ్‌లు, నాకా బందీలు నిర్వహించి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో, పటిష్టమైన పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం, నేర చరిత్ర కలిగిన వ్యక్తులను బైండోవర్ చేసే ప్రక్రియ కొనసాగుతుంది. ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి అరాచక శక్తులనైనా, వారి వెంట ఎవరైనా బలం, బలగం ఉన్నా ఉపేక్షింకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాము.

అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేరస్థుల నేరచరిత్రను డిజిటలైజ్ చేసి ఒక డేటాబేస్‌గా తయారు చేయడం జరుగుతుంది. దీని ద్వారా మన రాష్ట్రంలోని నేర చరిత్ర కలిగిన వారందరినీ ఒక క్లిక్ ద్వారా తెలుసుకోవచ్చు. తద్వారా చిన్న నేరగాళ్ళ నుండి పెద్ద నేరస్థుల వరకు అందరి చరిత్రను పోలీస్ శాఖ గుప్పెట్లో ఉండటమే కాకుండా వారిపై నిరంతర నిఘాను పెట్టి నేరాలను అదుపు చేయడం జరుగుతుంది.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అనగా ఈ-రక్షక్, ఈ-బీట్ వ్యవస్థల ద్వారా పోలీస్ శాఖ నేరస్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇదే తరహా వ్యవస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్ అంతటా నేరస్థుల కదలికలను త్వరిత గతిన పసిగట్టవచ్చు.

సీసీ టివి కెమేరాలు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్, ఫేస్ రికగ్నిజేషన్ సిస్టం, వివిధ రకాల ఎనల్‌టిక్స్ మరియు ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని నేరాలను అదుపుచేసి, సంఘవ్యతిరేక శక్తులు, నేరస్థులపై ఉక్కుపాదం మోపి, నేర రహిత మరియు శాంతియుత వాతావరణంలో జీవించేందుకు వివిధ చర్యలన తీసుకోవడం జరుగుతుంది. ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేకరించిన ఆధారాలు నేరనిరూపణలో తిరుగులేని సాక్ష్యాలుగా ఉండి, నేరస్థులు తప్పించుకోకుండా ఉపయోగపడతాయి. అంతేకాకుండా నేరస్థులకు ఆశ్రయం కల్పించే శక్తులకు కూడా నియంత్రించడం జరుగుతుంది.

వివిధ సంఘటనలు మరియు కేసులలో ప్రజలు ముందుకు వచ్చి వివిధ ప్రచార మాధ్యమాలు అనగా ఫోన్లు, వివిధ మొబైల్ యాప్స్, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందించి పోలీస్ శాఖకు సహకరించడం జరుగుతోంది. భవిష్యత్తులో ఇదే తరహా సహకారం అందించి పోలీసులు ప్రజలకు మరిన్ని సేవలు చేసేందుకు తోడ్పడతారని ఆశిస్తున్నాము.

--xx--